## క్లుప్తంగా

### ప్రజా సమస్యలపై పోరాడే జహంగీర్‌ను గెలిపించాలి



మాట్లాడుతున్న చెరుపల్లి సీతారాములు

సంస్థాన్ నారాయణపురం: ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. సోమవారం మండలంలోని పుట్టపాక, గుజ్జ, మల్లారెడ్డిగూడెం, సర్వేల్, అల్లందేవిచెర్వు, కోతులపురం, చిమిర్యాల, కంకణాలగూడెం, సంస్థాన్ నారాయణపురంలో ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సైకిలాబ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు దోనూరి నర్సిరెడ్డి, మండల కార్యదర్శి దోడ యాదవరెడ్డి, చింతకాయల నర్సింహ, జంగయ్య, శ్రీనివాసాచారి, సుదర్శనాచారి, చాడ నర్సింహ, రాములు తదితరులు పాల్గొన్నారు.

**సీపీఎం గెలుపుతోనే సమస్యలు పరిష్కారం**

భువనగిరి రూరల్ : సీపీఎం గెలుపుతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్ అన్నారు. పట్టణ కేంద్రంలో సోమవారం సీపీఎం ప్రచార జాతను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువగనిరి జిల్లా కేంద్రమైన నేటికీ ప్రభుత్వ డిగ్రీ, పిజీ, ఇంజనీరింగ్ కళాశాలలు లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, వెంకటేశ్, కొండమడుగు నర్సింహ, దాసరి పాండు, అంజయ్య, గుమ్మడి నరేష్, సాయి పాల్గొన్నారు.

### హోటళ్లలో తనిఖీలు

భువనగిరి క్రైం : పట్టణంలోని పలు హోటళ్లలో సోమవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహారపదార్థాలను పరిశీలించారు. శాంపిల్స్ సేకరించి పరీక్షల నిమిత్తం హైదరాబాదులోని ల్యాబ్‌కు పంపారు. కల్తీ అని తేలితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఇటీవల అదనపు కలెక్టర్(రెవెన్యూ) పలు హోటళ్లను తనిఖీ చేసి సేకరించిన శాంపిల్స్‌లో కల్తీ ఉన్నట్లు తేలడంతో రూ.2,50,000లు జరిమానా విధించారు. తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు డాక్టర్ సుమన్‌కళ్యాణ్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

### 'దివీస్' ఉద్యోగులకు అవార్డులు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలో గల దివీస్ లేబోరేటరీస్ లిమిటెడ్ సంస్థ ఉద్యోగులకు రాష్ట్ర స్థాయిలో సేఫ్టీ అవార్డులు లభించాయి. వరల్డ్ డే ఫర్ సేఫ్టీ అండ్ హెల్త్ ఎట్ వర్క్–2024ను పురస్కరించుకొని నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ తెలంగాణ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో బహుమతులు అవార్డులు ప్రదానం చేశారు. ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాణికుముదిని, పరిశ్రమల శాఖ రాష్ట్ర డైరెక్టర్ బి.రాజగోపాల్‌రావు చేతుల మీదుగా ఉద్యోగులు అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జాయింట్ చీఫ్ ఇన్స్‌పెక్టర్ వై.మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### పంటకోత ప్రయోగంతోనే దిగుబడి అంచనా

బొమ్మలరామారం : పంటకోత ప్రయోగంతోనే దిగుబడి అంచనా సాధ్యమని జిల్లా గణాంక అధికారి రాజ్యం అన్నారు. సోమవరాం మండలంలోని యావపూర్ గ్రామంలో నిర్వహించిన వరి పంట కోత ప్రయోగాన్ని పరిశీలించారు.ఆమె వెంట మండల గణాంకాల అధికారి శ్రీనివాస్, రెవిన్యూ సిబ్బంది ప్రకాష్,గణేష్, రైతులు ఉన్నారు.

### ఉపాధిహామీ పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలి

ఆత్మకూరు(ఎం): ఉపాధిహామీ పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీఓ ఎండీ నిరంజన్‌వలీ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్ పర్సన్‌ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఎంపీఓ పద్మావతి, ఏపీఓ బి. రమేష్, ఏపీఎం పక్కీరయ్య తదితరులు పాల్గొన్నారు.

### బెల్లి లలిత జయంతి

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం బెల్లి లలిత జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆమె చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాము, మురళీ కృష్ణ, శ్రీరామ్, సతీష్, భద్రయ్య, భీముడు, యాదయ్య, నర్సింహ పాల్గొన్నారు.

### రెండు గడ్డివాములు దగ్ధం

భువనగిరి క్రైం : ప్రమాదవశాత్తు పట్టణంలోని జంఖానగూడెంలో రెండు గడ్డివాములు దగ్ధమైన సంఘటన సోమవారం జరిగింది. వివరాల ప్రకారం కుమ్మరివాడకు చెందిన భైరవ శ్రీకాంత్ కు జంఖానగూడెంలో రెండు గడ్డి వాములు ఏర్పాటు చేసుకున్నాడు. సోమవారం సాయంత్రం ప్రమాదవశాత్తు గడ్డి వాములకు మంటలంటుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందుకుని వచ్చి మంటలార్పారు. అప్పటికే 2 గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు రూ. 70వేల ఆస్తినష్టం జరిగినట్లు ఫైర్ సిబ్బంది తెలిపారు.

# అప్పుల్లో సిరిపురం చేనేత సొసైటీ

- అధికారి ఖాతాలో సబ్సిడీ డబ్బులు రూ.16 లక్షలు
- సీసీ బ్యాంకులో రూ.30 లక్షలకు పైగా సొసైటీ అప్పు
- చేనేత సొసైటీపై వడ్డీ భారం



సిరిపురం చేనేత సహకార సంఘం

రామన్నపేట : అధికారుల అలసత్వం సహకార చట్టంలోని నిబంధనలు సిరిపురం చేనేత సహకార సంఘం పాలిట శాపంగా మారాయి.వేలాది మంది చేనేత కార్మికులకు ఉపాధి కల్పించిన.. సొసైటీ అప్పుల్లో కూరుకుపోయింది. విచారణలు, నివేదికలు ట్రిబ్యునల్ కేసుల్లో జాప్యం ఫలితంగా సొసైటీకి రావలిసిన నిధులు అధికారుల ఖాతాల్లో మూలుగుతున్నాయి. సొసైటీ నిర్వహణకోసం చేసిన అప్పులు, వడ్డీభారం రోజురోజుకు పెరిగిపోతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పేరొందిన చేనేత సహకార సంఘాల్లో సిరిపురం ఒకటి. వెల్లంకి, గొల్నేపల్లి, కుంట్లగూడెం, ఏపూరు సొసైటీలు ఒకప్పుడు సిరిపురం సంఘంలో భాగమై ఉండేవి. ప్రస్తుతం సొసైటీలో 1,034మంది వాటాదారులు ఉన్నారు. 800కు పైగా మగ్గాలు ఉన్నాయి. పాలకుల విధానాలు, పెరిగిన ముడిసరుకుల ధరలు, యాంత్రీకరణ నేపథ్యంలో మగ్గాల సంఖ్య క్రమేపి పడిపోతుంది. సొసైటీలో సభ్యులకు ఆర్డర్ ఫారాల ద్వారా పని కల్పించడం జరుగుతుంది. సభ్యులకు నూలు, రంగులు అందజేసి వారు ఉత్పత్తిచేసిన బట్టలను కొనుగోలు చేయడం జరుగుతుంది. అట్టి వస్త్రాలను టెస్కో, ఇతర సంస్థల ద్వారా విక్రయించడం జరుగుతుంది.

**అధికారి ఖాతాలో నిధులు**

కార్మికులకు పంపిణీ చేయడానికి గాను సొసైటీలు నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా నూలు కొనుగోలు చేస్తుంది.నూలు కొనుగోలుపై ప్రభుత్వం 10 శాతం సబ్సిడీని ఇస్తుంది. సబ్సిడీ మొత్తంను జిల్లా సహాయ సంచాలకుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. అట్టి మొత్తంను ఏడీ సొసైటీ ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. సిరిపురం సొసైటీకి సంబంధించిన సుమారు పది సంవత్సరాల సబ్సిడీ డబ్బులు రూ.16,22,100 ఏడీ ఖాతాలో నిల్వ ఉన్నాయి. 2018లో పాలకవర్గంపై ఆరోపణలు రావడంతో 51 ఎంక్వయిరీ నిర్వహించారు. ఎంక్వయిరీ రిపోర్ట్‌పై పాలకవర్గం సహకార ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. కేసు పెండింగ్‌లో ఉన్నది. ప్రభుత్వ అధికారి పర్సన్ ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్నారు ఈ కారణంతో సొసైటీ ఖాతాలో జమ కావలసిన సబ్సిడీ డబ్బులు జిల్లా సహాయ సంచాలకుడి ఖాతాలో నాలుగైదేళ్లగా మూలుగుతున్నాయి. సొసైటీ నిర్వహణ, కూళ్ల పంపిణీ, నూలు రంగుల కొనుగోలు కోసం ఓవర్‌డ్రాఫ్ట్ రూపంలో సీసీబ్యాంకులో రూ.30 లక్షలకు పైగా అప్పు ఉంది. ప్రభుత్వం స్పందించి అధికారి ఖాతాలోని నిధులను సొసైటీఖాతాలో జమ చేయించాలని సంఘసభ్యులు కోరుతున్నారు.

**వడ్డీభారం పెరుగుతుంది**



సొసైటీకి రావాల్సిన నూలు సబ్సిడీకి సంబంధించిన డబ్బులు సుమారు రూ.16లక్షలు ఏడీ ఖాతాలో ఉన్నాయి. సొసైటీ నిర్వహణకోసం ఓడీ రూపంలో అప్పు చేయాల్సి వస్తుంది. ఇప్పటికే అప్పుల్లో ఉన్న సొసైటీపై మరింత వడ్డీ భారం పడుతుంది. డబ్బులు సొసైటీ జమ చేయాలని పలు మార్లు అధికారులను కోరినప్పటికీ స్పందించడం లేదు.

–అప్పం లక్ష్మీనర్సు, మాజీ సర్పంచ్, సిరిపురం

**చట్ట పరిధిలో వ్యవహరిస్తున్నాం**

సిరిపురం చేనేత సొసైటీ వ్యవహారాలపై విచారణ కూడా జరిగింది. పాలకవర్గం సహకార ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. డీఓ పర్సన్ ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్నాడు. నూలు సబ్సిడీకి సంబంధించిన డబ్బు గల అకౌంట్‌ను ఫ్రీజ్ చేయడం జరిగింది. చట్ట పరిధిలోని వ్యవహరిస్తున్నాం. ఉన్నతాధికారులు ఉత్తర్వులు ఇస్తే డబ్బులు రిలీజ్ చేయడం జరుగుతుంది.

–విద్యాసాగర్ చేనేత జిల్లా సహాయ సంచాలకుడు

## ప్రజలంతా బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలవాలి

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



మహిళలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : ప్రజలంతా బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. సోమవారం మండలంలోని నీర్నెముల గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పదేళ్లపాలనలో పేదలకోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశాడన్నారు. బలహీనవర్గాలకు చెందిన బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలని కోరారు. అనంతరం ఇటీవల మృతిచెందిన పాలసంఘం అధ్యక్షురాలు సాగర్ల ఐలమ్మ కటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, మాజీమార్కెట్ వైస్‌చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్, సతీష్, పోతరాజు సాయి, ఎండీ ఆమేర్, బత్తుల వెంకటేశం, ఆవుల నరేందర్, రవిందర్, ఆవుల శ్రీధర్, జెట్టి శివకుమార్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు : బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేషం గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో సోమవారం నిర్వహించిన బీఆర్ఎస్ మున్సిపాలిటీ, మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో పార్టీ జెండాను, నాయకులను, కార్యకర్తలను కాపాడే బాధ్యత నాదేనని అన్నారు. నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయిలో కష్టపడి పని చేయాలన్నారు. నిరాశకు లోను కావొద్దని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, సింగిల్‌విండో చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహ్మారెడ్డి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, మార్కెట్ మాజీ చైర్మన్లు కె.యాకూబ్‌రెడ్డి, టి.యాకూబ్‌రెడ్డి, సోంమల్లు, శైలజ, మర్రి అనిల్, అనిత, ఇంద్రజ్యోతి, అవిశెట్టి స్వామి, తిరుమలేష్, పద్మారెడ్డి, పిచ్చయ్య, గోవర్ధన్, క్రాంతికుమార్‌రెడ్డి, రఘుపతి, యాదగిరి, సాయి, ప్రభాకర్ పాల్గొన్నారు.

## దేవుని పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీ



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట రూరల్: దేవుని పేరుతో బీజేపీ రాజకీయాలు చేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. పట్టణ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌తో పాటు ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన పలువురు నాయకలు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే దేశ, రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీజేపీతోనే పోటీ అన్నారు. కులాలు, మతాల పేరుతో బీజేపీ ఓట్లు దండుకోవాలని చూస్తుందన్నారు. ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీలో చేరినవారిలో బీమగాని సంతోష్, నరేష్, రాము, సారయ్య, మోహన్, సంపత్, క్రిష్ణమూర్తి, శివరాత్రి నరేష్, లింగం గౌడ్, రాజ్ కోటి ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, కానుగు బాలరాజ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు బందారపు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మేడే ఉత్సవాలను విజయవంతం చేయాలి



యాదగిరిగుట్ట రూరల్ : మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు



ఆలేరురూరల్ : వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

యాదగిరిగుట్ట రూరల్: మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు పిలుపునిచ్చారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, మండల కార్యదర్శి గోపగాని రాజు, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, బండి జంగమ్మ, మండల కార్యదర్శి కళ్లెపల్లి మహేందర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పెంటయ్య, మహేందర్, అంజయ్య, శంకర్ రాములు, మల్లయ్య, అంజయ్య పాల్గొన్నారు.

వలిగొండ : మేడే ఉత్సవాలను విజయంతం చేయాలని సీపీఐ మండల అధ్యక్షుడు పోలేపాక యాదయ్య అన్నారు. సోమవారం మండలకేంద్రంలో మేడే ఉత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి మహేష్, మచ్చ లక్ష్మీనారాయణ, బొడిగే సుదర్శన్, చొప్పరి వెంకటేష్, సుద్దాల సాయికుమార్, మేడి దేవేందర్, ఎస్ రజిత, సూరిబాబు, మురళి పాల్గొన్నారు.

**కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం**

ఆలేరురూరల్ : కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం వద్ద ఏఐటీయూసీ యూనియన్ నాయకులతో కలిసి సోమవారం మేడేను ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పల్లె శ్రీనివాస్, పల్లె వెంకటేయ్య, కొరుటూరి శ్రీనివాస్, ఉప్పలయ్య, చంద్రయ్య, బీరయ్య, వెంకటేష్, జాహంగీర్, సంపత్ పాల్గొన్నారు.

**వాల్‌పోస్టర్ ఆవిష్కరణ**

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం మే డే వేడుకలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, రామలింగం, సుధాకర్, నర్సింహ, వెంకటేశ్, రాములు, బి.యాదయ్య, భాస్కర్, డి.యాదయ్య, శ్రీను పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడిగా జంగ శ్రీను**

మోత్కూరు : బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడి గా మాజీ ఎంపీటీసీ జంగ శ్రీనును నియమిస్తూ మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు.

**వాహనాల తనిఖీ**

భూదాన్‌పోచంపల్లి : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని జలాల్‌పురం వద్ద పోలీసులు సోమవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలో చేపట్టిన వా హనాల తనిఖీల్లో 37 లీటర్ల మద్యం, రూ.2 లక్షలు పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సైదిరెడ్డి, సిబ్బంది శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

**అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే**

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని అంగన్‌వాడీ–2 కేంద్రంలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ చిన్నారులకు ప్రొగ్రెస్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ బి. శోభ పాల్గొన్నారు.

**ఎన్ఎస్‌యూఐ మండల కమిటీ ఎన్నిక**

రాజాపేట : మండల కేంద్రంలో ఎన్ఎస్ యూఐ మండల కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూత న కమిటీని ఎన్నుకున్నారు. ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా కందుకూరు శ్రీను, ఉపాధ్యక్షుడిగా నంగునూరి శివకుమార్, ప్రధాన కార్యదర్శి బర్మ బాలరాజు, సంపత్ స్వామిలతోపాటు గ్రామశాఖలుగా బూక్యా పవన్ కళ్యాణ్, ఈశ్వర్, విష్ణు, గణేష్, అనీల్, రాజ్‌కుమార్, రాజు తదితరులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ముడావత్ రవీంద్రనాయక్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డమీది నిఖిల్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ పాల్గొన్నారు.

**మాదిగలంతా బీజేపీకి అండగా ఉండాలి**

చౌటుప్పల్ : ఎంపీ ఎన్నికల్లో మాదిగలంతా బీజేపీకి అండగా ఉండి గెలిపించుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్ర. ఆరె శ్రీనివాస్, జక్క మోహన్‌రెడ్డి, చాడ మంజూల, తిరుమలేష్, దశరథ ఎడ్ల రాము పాల్గొన్నారు. దానకార్యదర్శి బోయ లింగస్వామి అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మాదిగజాతి ఉద్యమసారథి మంద కృష్ణమాదిగ పిలుపును గౌరవించి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి



వలిగొండ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్‌పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి పట్టణంలో ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బూత్ స్థాయి, ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ శాఖఅధ్యక్షులు కూర వెంకటేశం, ప్రమోద్‌కుమార్, రవికుమార్, జహంగీర్, వనితరాములు, వెంకటేశం, సత్యనా రాయణ, శ్రీనివాస్, అవైస్‌చిస్తీ పాల్గొన్నారు.

**రోడ్ షోను జయప్రదం చేయాలి**

వలిగొండ : కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి మల కిరణ్ కుమార్ రెడ్డి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించనున్న రోడ్డు షోను విజయ వంతం చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఆయన స్వగృహంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్, మాజీ ఎంపిపి చిట్టెడి జనార్దన్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, కుంభం విద్యా సాగర్ రెడ్డి, గుణ్అం లక్మారెడ్డి, చెరుకు శివయ్య, కుందారపు కొమురయ్య, నాగేశ్వర్ , సత్తి రెడ్డి, గరిసె రవి, బద్దం సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిని కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి.పక్కన ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం

చౌటుప్పల్ : భువనగిరి ఎంపీ సీటును గెలిచి కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం అన్నారు. పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. పదేళ్ల కాలంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరోసారి గుర్తుచేయాలన్నారు. ఆచరణకు సాధ్యంకాని హామీలతో అధికారంలోకి వచ్చి ప్రస్తుతం హామీలను విస్మరించి చేతులెత్తేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, డిల్లీ మాధవరెడ్డి, నాయకులు కొత్త పర్వతాలు, మల్లేశం, జి.వెంకటేశం, ఏ.కృష్ణ, బాలరాజు, యోగానందం, ఏ.యాదగిరి, మల్లేశంగౌడ్, రాంరెడ్డి, రమేష్, మహేష్, నరేష్, మహేష్, ఆకాష్‌రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

## మోదీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం



బొమ్మలరామారం : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బూర నర్సయ్యగౌడ్

రాజాపేట : ప్రధాని నరేంద్రమోదీ పాలనలోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని బేగంపేట, రేణికుంట, రాజాపేట గ్రామాల్లో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు దాచపల్లి రాజు, నాయకులు ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కస్తూరి మాధురి, రాణి, సిద్దేశ్వర్, బూర్గు శేఖర్‌రెడ్డి, కాయితి బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మెండు భగవాన్‌రెడ్డి, మేక రమేష్, శివ పాల్గొన్నారు.

**బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం**

బొమ్మలరామారం : బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని ఫకీర్‌గూడ, మేడిపల్లి, మైలారం, నాగినేనిపల్లి, బొమ్మలరామారం,జలాల్‌పూర్ రామలింగంపల్లి, చీకటిమామిడి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, పడమటి జగన్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు చిమ్ముల రవీందర్ రెడ్డి, కొలను చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి, కుర్మిండ్ల అనిత ఈశ్వర్ గౌడ్, కృష్ణాగౌడ్, మామిండ్ల కృష్ణ, మహేష్ గౌడ్,గంగాదేవి శ్రీశైలం, రామిడి రాంరెడ్డి, మధు, పరిధ మహేష్ ,సల్లా శివ పాల్గొన్నారు.

వలిగొండ : బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. సోమవారం మండలంలోని నాతాళ్లగూడెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీఎస్ రెడ్డి, ఏలే చంద్రశేఖర్, యాదిరెడ్డి, రాచకొండ కృష్ణ, దంతూరి సత్తయ్య, సుదర్శన్, శ్రీనివాస్, మత్స్యగిరి, తానీషా, అనిల్ కుమార్,లింగ స్వామి, వెంకటేష్, సంతోష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల, లింగరాజుపల్లి గ్రామాల్లో సోమవారం బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బొట్టు అబ్బయ, గజరాజు కాశీనాథ్, నాయకులు సూదగాని శ్రీహరి, వెంకటేష్, సహదేవ్, నాగరాజు, మల్లారెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం పట్టణ కేంద్రంలోని 9వ వార్డులో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి శివకుమార్ సాహేశ్, బస్వలింగం, శ్రీనివాస్, సిద్దు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధి లింగోజిగూడెంలోని 27, 28వ బూత్‌లలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా టెలికాం అడ్వయిజరీ బోర్డు మెంబర్ రమనగోని శంకర్, మాజీ ఉపసర్పంచ్ పిల్ల బుచ్చయ్య, భిక్షమాచారి, బాతరాజు ప్రవీణ్, ఇటికాల దామోదర్ రెడ్డి, నాయకులు ఊదరి రంగయ్య, పాల్గొన్నారు.

**సమన్వయంతో పని చేయాలి**

మోత్కూరు : బీజేపీ బూత్ అధ్యక్షులు, కో ఆర్డినేటర్లు సమన్వయంతో పని చేయాలని ఆ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కాప రవి అన్నారు. సోమవారం జరిగిన బూత్ అధ్యక్షుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కూరాకుల వెంకన్న, పోచం సోమయ్య, కె.నాగార్జున్‌రెడ్డి, దొంతి నర్సింహా రెడ్డి, ఏనుగు జితేందర్‌రెడ్డి, మల్లేషం పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయికి వెళ్లకుండానే విచారణ

- అధికారి తీరుపై రైతుల ఆగ్రహం

మోత్కూరు : మోత్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో సింగిల్‌విండో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో తరుగు పేరుతో తూకంలో దోపిడి జరుగుతున్న వైనంపై ఈ నెల 28న సాక్షి దినపత్రికలో 'తరుగు పేరిట ధాన్యంలో కోత' అను శీర్షికతో కథనం ప్రచురితమైంది. అయితే దీనిపై సివిల్ సప్లై గిర్దావర్ హరిశ్చంద్రారెడ్డి క్షేత్రస్థాయికి వెళ్లకుండానే సోమవారం కలెక్టరేట్ నుంచే ఫోన్‌లోనే విచారణ చేసి ఎలాంటి అవకతవకలు జరగలేదని ఉన్నతాధికారులకు నివేదిక అందించినట్లు తెలిసింది. దీనిపై సింగిల్‌విండో సీఈఓ వరలక్ష్మిని వివరణ కోరగా అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి విచారణ జరపలేదని తెలిపారు. గిర్దావర్ హరిశ్చంద్రారెడ్డిని సంప్రదించగా క్షేత్రస్థాయికి వచ్చి విచారించ లేదనేది వాస్తవమేనని, ఫోన్‌లోనే కేంద్రం నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నానని తెలిపారు. క్షేత్ర స్థాయికి వచ్చి తప్పకుండా విచారిస్తామన్నారు. క్షేత్ర స్థాయిలో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించకుండానే బాధిత రైతులకు సమాచారం ఇవ్వకుండానే కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అడిగి ధాన్యం కొనుగోలులో ఏ విధమైన అవకతవకలు జరుగ లేదని ఉన్నతాధికారులకు నివేదికలు అందించడం పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పలువురికి ఆర్థికసాయం

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన దేవర శ్రీశైలం ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి సోమవారం పలువురు ఆర్థికసాయం అందజేశారు. గ్రామస్తులు రూ.46 వేలు, స్నేహితులు రూ.35వేలు, కురుమ సంఘం నాయకులు రూ.22 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ నాయకులు బద్దం నాగార్జున్‌రెడ్డి, నల్ల మధు, బద్దం దిలీప్, చేకూరి నాగన్న, నర్సింహ, నర్సింహ, శంకర్, కృష్ణ, నర్సిరెడ్డి పాల్గొన్నా రు. మున్సిపల్ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నా యకుడు కూసంపల్లి నర్సయ్య ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందాడు. సోమవారం మృతుడి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఆయన వెంట మేఘారెడ్డి, యాకూబ్‌రెడ్డి, రమేష్, మర్రి అనిల్, రచ్చ లక్ష్మీనర్సింహ రెడ్డి, అశోక్‌రెడ్డి, గుంటి దేవా, సోంమల్లు పాల్గొన్నారు.

## ఘనంగా కల్యాణ మహోత్సవం



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం గ్రామంలో సోమవారం బీరప్ప కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో నైవేద్యం సమర్పించారు. వేడుకల్లో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి, బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజి ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్‌లు పాల్గొని పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సామల వెంకటేశం, జెడ్పీటీసీ బీరుమల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ చిందం మల్లికార్జున్, ర్యాకల శ్రీనివాస్, రాఘవేందర్‌రెడ్డి, మదుసూదన్‌రెడ్డి, జనగాం పాండు, సురేష్ యాదవ్, వీరేష్ యాదవ్ పాల్గొన్నారు.

## చామల కిరణ్‌కుమార్‌రెడ్డికే మద్దతు

ఆత్మకూరు(ఎం): పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికే ఎమ్మార్పీఎస్ మద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరికుంట్ల గణేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆదేశాల మేరకు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం కోసం ఎమ్మార్పీఎస్ కృషి చేస్తుందన్నారు. సమావేశంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తుపుల స్వామి, వస్తుపుల ఎల్లయ్య, మేడి శ్రీనివాస్, పంది రవీందర్, కానుకుంట్ల సారయ్య, కదిరె నవీన్, చంద్రయ్య పాల్గొన్నారు.

## ఎల్ఓసీ అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని మెహర్‌నగర్ గ్రామానికి చెందిన పబ్బు భారతమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.2.70 లక్షల ఎల్ఓసీ చెక్కును సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు కోట సురేందర్, మాజీ వార్డుసభ్యులు కళ్లెం సాయిలు, కోట భాస్కర్, మాజీ సర్పంచ్ ఆకుల శ్రీలత, కుందారపు మల్లేశ్, పబ్బు రజిత, యంజాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అభినందన

భువనగిరి : సూర్యాపేటలో ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర స్ప్రింట్ మిడిల్, లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ మీట్‌లో భువనగిరికి చెందిన ఇద్దరు క్రీడాకారులు రాష్ట్ర స్థాయి మెడల్స్ సాధించారు. మెన్ విభాగంలో 1500 మీటర్ల పరుగు పందెంలో గుగులోతు సునీల్ గోల్డ్ మెడల్, అండర్–14 బాలుర విభాగంలో మరికొండ గణేష్ బ్రాంజ్ మెడల్ సాధించారు. మెడల్స్ సాధించిన క్రీడాకారులను సోమవారం కోచ్ గోనేటి గోపాల్ హనుమాన్ అభినందించారు.